neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 25 శనివారం, ఏప్రిల్ 2026 సంపుటి : 15 సంచిక :352 పేజీలు 12 వెల : 5/-




# మంత్రి శ్రీధర్ బాబు ని వాటర్ వర్క్స్ మరియు యు జి డి సమస్యలపై కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**మంత్రి శ్రీధర్ బాబు ని వాటర్ వర్క్స్ మరియు యు జి డి సమస్యలపై కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు కాలినీలు ఆదర్శ్ నగర్, శ్రీ వృద్ధి ఎంక్లేవ్, మెట్కన్ గూడా విలేజ్, బాలాజీ లేఔట్, శ్రీరామ్ నగర్,సాయి సువిధ అపార్ట్మెంట్స్, హంసరాజ్ ఎన్క్లేవ్, అయ్యప్ప కాలిని, కైసర్ నగర్, గాలి పోచమ్మ బస్తి తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు నూతన మంచినీటి కనెక్షన్లు, కాలనీలలో నూతన పైప్ లైన్లు నిర్మాణం, లో ప్రెషర్ ద్వారా వాటర్ స్వరూపరాలు అంతరాయం ఏర్పడడం వంటివి మరియు ఇతర మౌలిక వసతుల కల్పనపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని కలిసి వారి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు..అదేవిధంగా వాటర్ వర్క్స్ ద్వారా చేపట్టే సుమారు 50 కోట్ల నిధులకు సంబంధించి పూర్తి వివరాల కాపీని మంత్రివర్యులకు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా మంత్రి పూర్తి వివరాలను మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ నుంచి తీసుకొని సంబంధిత వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి గారితో వెనువెంటనే మాట్లాడి ఈ పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి టెండర్ దశలో ఆగిన పనులను వెంటనే సంబంధిత అధికారులు మరియు సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయాలని ఆదేశించారు..అదేవిధంగా వేసవికాలం దృష్ట కుత్బుల్లాపూర్ నియోజక వర్గ వ్యాప్తంగా మంచినీటి సమస్య ఏర్పడకుండా తగు చర్యలను ఇప్పటినుండి ప్రారంభించాలని ఎండి అశోక్ రెడ్డి ని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మీ దేవేందర్, బుచ్చిరెడ్డి మరియు పలు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు గోపాల్ కృష్ణ దయాకర్ రాజ్ కుమార్ అంజన్న శ్రీనివాస్, శ్రీపాదు తదితరులు పాల్గొన్నారు..



# నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరం లో నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓ ననుసరించి నియమ నిబంధనలు తప్పకుండ పాటించాలని అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.మీడియా రంగంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రిడిటేషన్ ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డిపిఆర్ఓ తిరుమల, కమిటీ సభ్యులుగా వి. రజనీకాంత్, మంత్రి ఆంజనేయులు వుక్కల్కర్ రాజేందర్నాథ్, వేణుగోపాల చారి, సయ్యద్ కౌసర్ అలీ, వి. శశిధర్, షేక్ మొయినుద్దీన్, బొక్కల వేణు, గంట చంద్ర శేఖర్, మహమ్మద్ ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వం నియంతృత్వ పోకడ వల్లే ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ గారి ఆత్మబలిదానం

**మరణించిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి**

**మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ప్రభుత్వం నియంతృత్వ పోకడ వల్లే ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ గారి ఆత్మబలిదానం చేసుకున్నాడని, మరణించిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధినల్ల జై శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ గారి ఆత్మబలిదానం సంఘటన తీవ్రంగా కలచివేసిందని హక్కుల సాధన కోసం పోరాడుతూ ఒక కార్మికుడిని కోల్పోవడం సమాజానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.గతంలో కే . చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేసి వారిని ఇబ్బందులకు గురి చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది.ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే, ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాము. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు ఈ సందర్భంగా మా ప్రధాన డిమాండ్లు:శంకర్ గౌడ్ గారి కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని,కుటుంబ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే, బండి సంజయ్ కుమార్ కాన్వాయ్ను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యఅన్నారు. ఇటువంటి చర్యలు తక్షణమే ఆపాలని కార్మికుల హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది. బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.




## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

- మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా

**కోల్కతా,ఏప్రిల్24నీలగిరి వార్త :**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.



## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట...

- 2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు
- ట్యాంక్బండ్పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్లో ఉద్రిక్తత
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్24నీలగిరి వార్త :**

హైదరాబాద్లో 2011లో జరిగిన మిలీనియం మార్చ్ కేసుకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.



## తెలంగాణలో మరో కొత్త పార్టీ...

- నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత
- కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
- తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం

**హైదరాబాద్,ఏప్రిల్24నీలగిరి వార్త**

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు.



# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

- రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్ను బలితీసుకుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఏప్రిల్24నీలగిరి వార్త ):**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు.

# పది ఎకరాలలో ఆయిల్ ఫామ్ లాభసాటిగా ఆయిల్ ఫామ్ సాగు





## ఆదర్శంగా నిలుస్తున్న రైతు

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆయిల్ పామ్ సాగు పట్ల రైతుల్లో ఆసక్తి పెరుగుతున్న తరుణంలో, గ్రామానికి చెందిన క్కురేష్ అనే వ్యక్తి ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తున్నారు. కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగంలో ఎలాంటి ముందస్తు అనుభవం లేకపోయినా, ధైర్యంగా ఆయిల్ పామ్ సాగులో అడుగుపెట్టి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.సాధారణంగా కొత్త పంటలను సాగు చేయాలంటే అనుభవం, అవగాహన అవసరమనే భావన ఉంటుంది. అయితే క్కురేష్ ఆ భావనను చెరిపేస్తూ, కృషి మరియు పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించవచ్చని నిరూపిస్తున్నారు. ఆయన తన ఆధీనంలో ఉన్న భూమిలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, నిపుణుల సలహాలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో పంటను పెంచుతున్నారు.ఈ సందర్భంగా క్కురేష్ మాట్లాడుతూ, “నాకు వ్యవసాయంపై ముందుగా అనుభవం లేకపోయినా నేర్చుకోవాలనే ఆసక్తి, ముందుకు సాగాలనే ధైర్యం నన్ను ఈ దిశగా నడిపించాయి. ఆయిల్ పామ్ పంటకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంది. సరైన విధానాలు పాటిస్తే ఈ పంట ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది” అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు కోసం నీటి వనరులు, ఎరువుల సమయానుకూల వినియోగం, పంట సంరక్షణ వంటి అంశాలు కీలకమని ఆయన సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.స్థానికంగా క్కురేష్ చేపట్టిన ఈ ప్రయోగం ఇతర రైతుల్లో కూడా కొత్త ఆశలను నింపుతోంది. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.“అనుభవం లేకపోవడం ఒక అడ్డంకి కాదు… నేర్చుకునే తపన ఉంటే అదే అనుభవంగా మారుతుంది” అనే సందేశాన్ని క్కురేష్ తన కార్యాచరణతో స్పష్టంగా తెలియజేస్తున్నారు. మొత్తంగా, మైనంపల్లి గ్రామంలో క్కురేష్ చేపట్టిన ఆయిల్ పామ్ సాగు వ్యవసాయ రంగంలో కొత్త దిశను చూపిస్తూ, రైతులకు ప్రేరణగా నిలుస్తోంది. ఆయన ప్రయాణం మరెందరో రైతులను కొత్త పంటల వైపు అడుగులు వేయించేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది….

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి సర్పంచ్ రాంసింగ్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ శుక్రవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. వార్డు సభ్యులు కొర్ర లక్ష్మీ ప్రశాంత్.కొర్ర కిషన్ నాయక్.పులిజలా సంతోష వెంకట్. పులిజాల నాగరాజు. ఏఎన్ఎం విజయ. ఎం.ఎల్ హెచ్ పి స్వాతి. అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ఆయా కలమ్మ. గ్రామస్థులు పాల్గొన్నారు



# మర్రిచెట్టు తండాలో గ్రామపంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ డే

దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ పంచాయతీ రాజ్ డే సందర్భంగా నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా గ్రామ పంచాయతీలో గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ అధ్యక్షత వహించగా, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ సభలో గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. “మన గ్రామం మన బాధ్యత” అనే నినాదంతో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ గీత మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలు పనులు చేసుకోవాలని, అయితే ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నందున, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు కొనసాగించాలని ఆమె తెలిపారు.“గ్రామ అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి గ్రామస్తుడి కర్తవ్యం కూడా. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవనానికి పునాది” అని సర్పంచ్ నేనావత్ గీత జై లాల్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ బాలాజీ, వార్డు సభ్యులు బుజ్జి, నీలా కిషన్, జయలాల్, అంగన్వాడి కమల హెల్త్ ఏఎన్ఎం విద్యావతి, గ్రామ యువకులు పవన్, శ్రీకాంత్, జబ్బర్, నాయక్ గ్రామ మహిళలు బన్నీ సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.



# అసాధ్యమనుకున్న కేసుల్లోనూ అవయవాల పునరుద్ధరణ

**యశోద హాస్పిటల్ నందు రోబోటిక్ టెక్నాలజీతో లింబ్ సాల్వేజ్ చికిత్స**

నీలగిరి వార్త, సూర్యాపేట-

భారతదేశంలో ప్రాణాంతకమైన రోడ్డు ప్రమాదాల సంఖ్య నానాటికి పెరుగుతుంది. ఇటువంటి ప్రమాదాల్లో బాధితులు ‘పాలిట్రామా’ బారిన (శరీరంలో అనేక కీలక అవయవాలకు ఒకేసారి గాయాలు కావడం) పడుతుంటారు. ముఖ్యంగా కాళ్లు, చేతులు నుజ్జునుజ్జు కావడం, తీవ్రమైన ఎముకల ప్రాక్చర్ల వల్ల చాలా సందర్భాలలో ఆ అవయవాలను తొలగించడం జరుగుతుంది. అయితే, వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుని వైద్య రంగంలో యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) తమ అధునాతన ‘లింబ్ సాల్వేజ్ అండ్ రీ - కన్ స్ట్రక్షన్ ద్వారా అసాధ్యమనుకున్న కేసుల్లో కూడా అవయవాలను కాపాడి బాధితులకు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తోంది. రోబోటిక్ టెక్నాలజీ మరియు సంక్లిష్టమైన పునర్నిర్మాణం పద్ధతులను ఉపయోగించి, గతంలో తొలగించాల్సిందే అని భావించిన అవయవాలను సైతం విజయవంతంగా పునరుద్ధరణ చేస్తున్నారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ ఒ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీట్రామా కేర్‌తో పాటు ఎలక్టివ్ ఆర్థోపెడిక్ సర్జరిల్లో కూడా యశోద హాస్పిటల్స్ కొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది.డాక్టర్ కిరణ్ కే రెడ్డి బాదం (సీనియర్ కన్సలెంట్ ట్రామా, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, స్పోర్ట్స్) నేతృత్వంలో ఇక్కడ అత్యాధునిక రోబోటిక్-అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అందుబాటులోకి వచ్చింది.ఈ టెక్నాలజీ ద్వారా మోకాలు మరియు తుంటి మార్పిడి శస్త్రచికిత్సలను ‘సబ్-మిల్లీమీటర్’ ఖచ్చితత్వంతోనిర్వహిస్తారు. దీనివల్ల ఎముక నష్టం తక్కువగా ఉండటమే కాకుండా, శస్త్రచికిత్స తర్వాత నొప్పి తక్కువగాఉంటుంది. అంతే కాకుండా ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ ద్వారా వెన్నెముక సమస్యలు, డిస్క్ జారడం వంటి సమస్యలకు ‘కీహోల్’ పద్ధతిలో చికిత్స అందిస్తున్నారు. చిన్నపాటి కోత ద్వారా జరిగే ఈ సర్జరీ వల్ల రోగులు శస్త్రచికిత్స జరిగిన కొన్ని గంటల్లోనే నడవగలుగుతారు. ఇది వృద్ధులకు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఎంతో సురక్షితం. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కే రెడ్డి బాదం మాట్లాడుతూ “సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఆర్థోపెడిక్ సర్జరీ రంగం పూర్తిగా మారిపోయిందని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో విరిగిన అవయవమైనా, అరిగిపోయిన కీళ్లయినా లేదా వెన్నెముక సమస్యలైనా మా ప్రధాన లక్ష్యం ‘అల్ట్రా-మినిమల్లీ ఇన్వేసివ్’ తక్కువ గాయంతోకూడిన) చికిత్స అందించడమేనని తెలిపారు. రోబోటిక్ మరియు ఎండోస్కోపిక్ పద్ధతుల వలన పేషెంట్లు వేగంగా కోలుకోవడమే కాకుండా, వారి సాధారణ జీవితాన్ని త్వరగా పారంభించ గలుగుతారు. 24/7 అత్యవసర సేవలు మరియు అపాయింట్‌మెంట్లుయశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ విభాగంలో 24/7 ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, అత్యాధునిక రోబోటిక్ సూట్లుమరియు 30 డయాగ్నో సెక్ అందుబాటులో ఉన్నాయి. శస్త్రచికిత్స తర్వాత రోగికి ఫిజియోథెరపీ మరియుపునరావాస సేవలను కూడా ప్రత్యేకంగా అందిస్తారు.అపాయింట్‌మెంట్ల కోసం సంప్రదించండి:యశోద హాస్పిటల్స్ (సోమాజిగూడ) లేదా మిర్యాలగూడ క్లినిక్ కోసం:లి మిస్టర్ రాం ప్రకాష్ 9866773492లి హాస్పిటల్ డెస్క్: 91 40 4567 4567 సంప్రదించాలని తెలిపారు




# గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామ పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని మడమడక సర్పంచ్ కావాటి అనూష ఆంజనేయులు అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం మడమడక గ్రామంలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సభలో అభివృద్ధి పరిశుభ్రత సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో పరిశుభ్రంగా ఉంచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ సామిన్, వార్డు సభ్యులు బాబా ,నవీన్, అబ్బు, జ్యోతి, బక్కయ్య, జాకీర్ , అంగన్వాడీ టీచర్ జయమ్మ ఆశా సైదమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

**కూరగాయల పెంపకం, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గు చర్చీపాలి**

**ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:





రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బంకెట్ హాల్ లో ఉద్యానవన ,పట్టు పరిశ్రమ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం జరిగిన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించడానికి ఒక కిలో ధాన్యానికి 2000 నుంచి 3000 లీటర్ల నీళ్లు అవసరమని అంతేకాకుండా ప్రతిసారి వరి పండించడం వలన భూసారం కోల్పోతుందని ఎరువులు ఎక్కువగా చేయవలసి వస్తుందని దిగబడి తగ్గిపోతుందని ఆయన అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్ ఫామ్ సాగులవల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కూరగాయల సాగు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. మనకు అవసరమైన కూరగాయలను ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. రైతులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులతో ఆయిల్ ఫామ్ కూరగాయల సాగు, వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. తన చిన్నతనంలో తాను తుంగతుర్తిలో ప్రతి సంవత్సరం కూడా వేసవి సెలవుల్లో తుంగతుర్తి వెళ్లేవాడినని, అక్కడ కరువు ప్రాంతం కాబట్టి ఎక్కువగా నీటి అవసరం లేని పంటలు పండించే వాళ్ళని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు తగిన రీతిలో అవగాహన కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అంతేకాకుండా గిట్టుబాటు ధరలు కూడా వచ్చే విధంగా చేయాలని చెప్పారు. తాను తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి వ్యవసాయ పరిశోధనలు చేయడానికి ఇజ్రాయిల్ దేశం వెళ్ళామని, అక్కడ ఎడారి ప్రాంతంలో కూడా వారు తక్కువ నీటితో పంటలు పండించడం చేస్తున్నారని మనం కూడా అటువంటి ఆధునిక పద్ధతులతో సాగు చేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. రైతులు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని, 2012 నుండి తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు, తన తల్లి పేరుమీద హయత్ నగర్ లో డైరీ నడిపిస్తున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు సబ్సిడీతో యంత్రాలు అందిస్తుందని కాబట్టి రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మొగ్గు చూపాలని చెప్పారు. కూరగాయలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులను ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా,రుణమాఫీ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి , వైస్ చైర్మన్ పంతంగి మల్సూరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఆయిల్ ఫెడ్ ఇన్చార్జి అలీం, కె వి కే సీనియర్ సైంటిస్ట్ నరేష్ , ఇఫ్కో మేనేజర్ వెంకటేష్, జెకే పేపర్స్ మేనేజర్ రామకృష్ణ ,
మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం"కలకోవ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ

### ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాదివంటిది

### గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:ఏప్రిల్ 24**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామపంచాయతీఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఈసందర్భంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది వంటివిఈవ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం, రాష్ట్రం,జిల్లా,మండలం గ్రామాలు, సుభిక్షంగా ఉంటాయని, ఆయన అన్నారు, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ బైరు భూమికి బయటకు వెళ్లకుండా, మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు,అదేవిధంగా ప్రాథమిక ఉపకేంద్రం ఏఎన్ఎం నాగమణి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది, గ్రామపంచాయతీలో రెండు తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగింది, శిధిలవ్యవస్థలోఉన్న ఎంపీపీ ఎస్, పాత బిల్డింగు ప్రమాదకరంగా ఉన్నందున పాఠశాల పిల్లల శ్రేయస్సు దృష్టి దానిని డిస్మెంటల్ చేయడానికి గ్రామసభ సంబంధిత మండల అధికారులకు ప్రతిపాదనలు పంపనయినది, ఈ వేసవి నీటి ఎద్దడి నివారణకు గాను ఒక బోరును అద్దెకి తీసుకోవడం జరిగిందనితెలిపారు. ఈతీర్మానాలకు గ్రామ ప్రజలు పాలకవర్గం సంపూర్ణంగా మద్దతి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవవెంకటాద్రి, పంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు, లైన్మెన్ లచ్చిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాతకోట్ల రమణ, బొడ్డుపల్లి సావిత్రి, సిద్దుల వీరయ్య,తిప్పని నవ్య, చిర్రా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా






ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ బొడ్డుపల్లి శ్రీను, ఏఎన్ఎం నాగమణి, ఆశవర్కర్ దొంతగాని నాగమణి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంటు పథకం ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర

### బి ఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు

**దేవరకొండ నీలగిరి వార్త**




పేద విద్యార్థుల ఉన్నత విద్య అభ్యసించేందుకు రూపొందించిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు ఆరోపించారు. దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు యావత్తు విద్యా వ్యవస్థను కుదిపేసిందని అన్నారు, ఈ ఒక్క తీర్పుతో వేలాదిమంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి అని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర సర్కార్ నుంచి స్పందన కరువైందని ఈ పథకం పథకాన్ని కొనసాగిస్తామని ప్రకటన ఇంతవరకు రాలేదని అన్నారు. నిరుపయోగమైన వాటికి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు.

# విజయరాఘవపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

### వాహనదారులకు మరియు బాటసారులకు దాహార్తిని తీర్చడమే లక్ష్యం

### గ్రామసర్పంచ్ సుంకర పిచ్చయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం వారిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్ ప్రారంభించి మాట్లాడుతూ, వేసవి కాలం సమయంలో వాహనదారులకు బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభించడం చాలా మంచి పుణ్యకార్యమని వారుఅన్నారు, ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకరి పిచ్చయ్య,ఉపసర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు,ఎం పి ఓ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్ లింగయ్య, వార్డ్ మెంబర్ కందుల రమణ, బుచ్చి రాములు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ కార్మికుల సమ్మె న్యాయబద్ధమైనదే

### సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### కార్మికులకు అండగా సిపిఐ

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైనదని ఆర్టీసీ కార్మికుల సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉండడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో ముందు జరుగుతున్న మూడో రోజు సమ్మెకు వారు పాల్గొని సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు సహనం కోల్పోవద్దని తీవ్ర చర్యలకు పాల్పడవద్దని వారు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆర్టీసీ కార్మికులు చేసిన కృషి గుర్తుంచుకోవాలన్నారు . పి ఆర్ సి చట్టబద్ధంగా అమలు చేసే అంశం కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ప్రభుత్వానికి ఉండవని అన్నారు. గురువారం నర్సంపేట డిపో వద్ద శంకర్ గౌడ్ అనే కార్మికుడు నిప్పంటించుకొని 80% శాతం కాలి చనిపోయిన కార్మికునికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. నల్లగొండ ,భద్రాచలం ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యయత్నం చేశారని , ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం కాదని కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరా వెంకటేశ్వర్లు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



# మాధవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సెక్టార్ స్థాయి గ్రాడ్యుయేషన్ డే

### అంగన్వాడి స్కూల్లో"ప్రవేట్ స్కూళ్లకు దీటుగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం అభినందనీయం

### జిల్లాసంక్షేమఅధికారి నరసింహారావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**

మునగాల:మండల పరిధిలోనిమాధవరం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ స్థాయి గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లాసంక్షేమఅధికారి నరసింహారావు,మాట్లాడుతూ, నేటి విద్యా విధానంలో కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్న తరుణంలో మాధవరం సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో ఒక సరికొత్త వలవడిక శ్రీకారం చుట్టింది ప్రైవేట్ ప్రీ స్కూళ్లకు ధీటుగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి అంగన్వాడి విద్యనాణ్యతనుచాటి చెప్పింది,ఈకార్యక్రమంలో (సి.పి.డి.ఓ.)డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పారిజాత,ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, గ్రామసర్పంచ్ ఆరేసురేందర్ రెడ్డి, మాధవరం సెక్టార్ సూపర్వైజర్ స్వర్ణలత,గ్రామపంచాయతీ సెక్రెటరీ అక్షిత గారు స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ గారు మాధవరం సెక్టార్ లోని అంగన్వాడి టీచర్స్ మరియు ఆయాలు హాజరయ్యారు. ?వీరితో పాటు ఈకార్యక్రమంలో చిన్నారి విద్యార్థులువారి తల్లిదండ్రులు. మరియు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




# గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే

### ప్రతి పౌరుడు గ్రామఅభివృద్ధిలో భాగస్వామ్యంకావాలి.

### గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**





మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ డాక్టర్ వేమూరిసత్యనారాయణ మాట్లాడుతూ,నాడుగాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే పల్లెలు బాగుండాలని పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు దేశం బాగుంటుందని ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ లు.కీలకమని. ఆవ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని. అలాగే గ్రామ సభలు. గ్రామ అభివృద్ధికి ఎంతో దహతపడతాయని. . అలాగే ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని. గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలనిఅన్నారు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా. అందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. . అలాగే గ్రామంలో వివిధరకాల పనుల తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు,గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ప్రధాన అర్చకుల వేతనం గురించి చర్చించి. సంబంధితఅధికారులు దృష్టికి తీసుకెళ్లారు,ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్, రేవూరి కళ్యాణి. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. అంగన్వాడీ.ఆశ,సమబావన సంఘం లీడర్లు. గ్రామపెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

### పౌర్ణమి ఫోక్స్ టీవీ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 24 :**



విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నూతనంగా పౌర్ణమి ఫోక్స్ టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ స్పెషల్ డాన్స్ క్యాంప్‌ను శుక్రవారం ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్స్ క్యాంప్‌లు యువతలోని ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా పిల్లలు ఇలాంటి క్యాంపుల ద్వారా జానపద, ఆధునిక నృత్య రీతుల్లో పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఇ.ఎల్.వి.అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల సాయిలు ఉమా మహేశ్వరి, బుడ్డ సురేష్, స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ ఆకుల శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ధీరజ్ ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## తక్షణమే ఆర్టీసీ కార్మికుల కోర్కెలు తీర్చి సమ్మె విరమింప చేయాలి

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటమే మార్గమని పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి తక్షణమే సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ఆందోళనతో సమ్మె చేస్తున్న కొందరు డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నం చేయటం సరైంది కాదని, పోరాడి హక్కులను సాధించుకోవాలని, పోరాటమే మార్గమని రోషపతి అన్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ప్రమాదంలో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోళ్ల శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని అన్నారు.అతని కుటుంబానికి ప్రభుత్వం నష్టపరహారంగా కోటి రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీలో డ్రైవర్,క్లీనర్ స్టాఫ్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఎన్నో ఆందోళనలు చేసినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని,గత ప్రభుత్వాలు నీతి కబుర్లు చెప్పాయి కానీ కార్మికులకు న్యాయం చేయలేదని,ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే కార్మికుల కోరికలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,ప్రసాద్,నాగరాజ్,రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే ఆర్టీసీ కార్మికుల కోర్కెలు తీర్చి సమ్మె విరమింప చేయాలి

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటమే మార్గమని పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి తక్షణమే సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ఆందోళనతో సమ్మె చేస్తున్న కొందరు డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నం చేయటం సరైంది కాదని, పోరాడి హక్కులను సాధించుకోవాలని, పోరాటమే మార్గమని రోషపతి అన్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ప్రమాదంలో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోళ్ల శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని అన్నారు.అతని కుటుంబానికి ప్రభుత్వం నష్టపరహారంగా కోటి రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీలో డ్రైవర్,క్లీనర్ స్టాఫ్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఎన్నో ఆందోళనలు చేసినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని,గత ప్రభుత్వాలు నీతి కబుర్లు చెప్పాయి కానీ కార్మికులకు న్యాయం చేయలేదని,ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే కార్మికుల కోరికలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,ప్రసాద్,నాగరాజ్,రామయ్య తదితరులు పాల్గొన్నారు.




### ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి" కుటుంబానికి తీరనిలోటు బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**



మునగాల:ఆర్టీసీడ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై తీవ్రఆగ్రహం వ్యక్తంచేస్తూ లిబహుజన స్టూడెంటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, మాట్లాడుతూ,శంకర్ గౌడ్ మృతి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తక్షణన్యాయం చేయాలని డిమాండ్ చేస్తూప్రజాసేవలో నిమగ్నమైన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. శంకర్ గౌడ్ మృతి వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీయాలని, కుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం అందించాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది అని అన్నారు.

## వడదెబ్బ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం భరోసా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**

: రోజురోజుకూ పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. పెరుగుతున్న ఎండలతో వడదెబ్బ మరణాలు సంభవిస్తున్నాయి. వడదెబ్బతో మృతిచెందినవారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రూ.4లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.పరిహారం పొందేందుకు కావాల్సిన పత్రాలు.. మరణానికి వడదెబ్బ కారణమని తెలిపే పోస్టు మార్టం రిపోర్టు పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎఫ్ఐఆర్ జిరాక్స్ గ్రామ పంచాయతీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రంమరణించిన రోజున ఎండ తీవ్రత అధికంగా ఉన్నట్లు వాతావరణ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం దరఖాస్తు విధానము

అర్హులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. ఆ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కలెక్టర్ తుదిఆమోదం తెలుపుతారు. కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే పరిహారం మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమవుతుంది. వడదెబ్బ మరణాల విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన సహాయం అందేలా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది...




## పేదలకు స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం.

### ఉచిత వైద్య సేవలు అభినందనీయం

### కోదాడ మున్సిపల్ చైర్మన్ ఏర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 24**

మునగాల:నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని లక్ష్మీపురం కాలనీ 1వ వార్డులో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,స్థానిక కౌన్సిలర్ సామినేని రజని ,నరేష్ లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యశోద ఆసుపత్రి వైద్యులు 300 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని సూర్యాపేటకు తీసుకువెళ్లారు.ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అందుకుగాను ఎంతో సేవ చేస్తున్న స్థానిక కౌన్సిలర్ సామినేని రజని,నరేష్, ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ఓరుగంటి కిట్టు, దేవరశెట్టి వెంకటేశ్వరరావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు,వంకాయల ప్రసాద్, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, వంకాయల స్వాతి, వంగవీటి రామారావు,వెంపటి వెంకటరమణ,తదితరులు పాల్గొనారు.





## ఈనెల 28న జరగబోయే విద్యా సదస్సును జయప్రదం చేయండి. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్కా రామ్ కిషన్ రావు

**కమాన్ పూర్ నీలగిరివార్తఏప్రిల్ 24.**

తెలంగాణ విద్యారంగం, వర్తమానం, భవిష్యత్తు సవాళ్లు అనే అంశం మీద, ఈనెల 28 న కరీంనగర్ లోని పద్మశాలి భవన్లో జరిగే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యా సదస్సును విజయవంతం చేయాలని డిటిఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మల్కా రామకృష్ణ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామగిరి మండలంలోని జెఎన్టి కళాశాలలో సెన్సెస్ ట్రైనింగ్ భోజన విరామ సమయంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. అలాగే రెండవ సమావేశంలో టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలకు వక్తగా వీక్షణం సంపాదకులు ఎం వేణుగోపాల్ పాల్గొననున్నారు. కాబట్టి ఉపాధ్యాయ మిత్రులంద రూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాను.




## నేడు కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

### ఆదివారం భోనాల సమర్పణ

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 24::**

మండల పరిధిలోని దామెర గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి వార్షిక భోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సర్వం సిద్ధం చేసింది.స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి,దశమి పర్వదినాలను పురస్కరించుకుని ఈ రెండు రోజుల పాటు గ్రామం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరియనుంది.ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలు, భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా నేడు తెల్లవారుజాము నుంచే ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.ఉదయం 7:00 గంటలకు పచ్చతోరణంతో ఉత్సవాలు మొదలవుతాయి.అనంతరం 7:30 గంటలకు అఖండ దీపారాధన,8:00 గంటలకు గణపతి పూజ,సర్వ దేవతా పూజలను అర్చకులు నిర్వహిస్తారు.ఆదివారం నాడు భోనాల వేడుక ఘనంగా జరగనుంది.ఉదయం 7:00 గంటలకు భక్తులకు భోనాలను తీసుకుని ఆలయానికి చేరుకోవడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.గ్రామస్తులందరూ సంప్రదాయ పద్ధతుల్లో స్వామివారికి భోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు.ఈ సందర్భంగాకమిటీ సభ్యులు మాట్లాడుతూ,శనివారం జరిగే రుద్ర హోమం,శివపార్వతుల కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,తీర్థ ప్రసాదాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.భక్తులందరూ ఈ పవిత్రమైన ఉత్సవాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.






## అన్వర్ ఛాలెంజెర్స్ జట్టు ఘన విజయం

**కమాన్ పూర్ నీలగిరివార్త ఏప్రిల్ 24.**

కమాన్ పూర్ మండల కేంద్రం లో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ పోటీల్లో అన్వర్ చాలెంజర్స్ జట్టు మెదటి విజయం సాధించింది.అన్వర్ ఛాలెంజర్స్ టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నారు.మెదటగా బ్యాటింగ్ చేసిన దుద్దిళ్ల సైన్యం జట్టు 10 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది.ప్రవీణ్ 24,కొండన్న 11,సాదిక్ 8 పరుగులు చేశారు.అనంతరం ఛేజింగ్ కి దిగిన అన్వర్ ఛాలెంజెర్స్ మరో 10 బంతులు మిగిలి వుండగానే విజయం సాధించింది.ఇందులో అఫ్రోజ్ 18, అజయ్ 16,అనిల్ 12, సాయిరాం 9 పరుగులు చేసారు .మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అఫ్రోజ్ ఎంపికయ్యారు.అన్వర్ చాలెంజర్స్ జట్టు యజమాని సయ్యద్ అన్వర్ కీ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.అన్వర్ చాలెంజర్స్ బౌలర్ దినేష్ తను వేసిన 2 ఓవర్లలో కేవలం 5 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసి జట్టులో బెస్ట్ బౌలర్ గా నిలిచాడు.అలాగే రమేష్ కూడా 2 ఓవర్స్ లో 2 వికెట్లు తీసి 13 పరుగులు ఇచ్చాడు.



# అంతా నా ఇష్టం ప్రభుత్వ ఆదేశాలు అయితే నాకేంటి

**గ్రామసభ సమాచారం గ్రామస్తులకు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం**

**వివరణ కోరితే నేను వచ్చాక ఉన్నవారితో చేస్తానంటూ సమాధానం.**

**గ్రామాభివృద్ధికి తోడ్పడే గ్రామసభ సమాచారం ఇవ్వకపోవడంపై కార్యదర్శి పై పాలకవర్గం గ్రామస్తుల ఆగ్రహం.**

**కార్యదర్శి తీరు పై అధికారులు చర్యలు తీసుకుంటారా..? చేసింది మాధికారి అంటూ వత్తాసు పలుకుతారా..**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపై మండలం**

పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం రోజే గ్రామ పంచాయతీలకు ఓ పంచాయతీ కార్యదర్శి వల్ల అవమానం జరిగింది.గ్రామస్థాయిలో ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం నవాబ్ పేట్ మండలంలో చర్చనీయాంశమైంది.శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసిన మాధారం,మీనేపల్లి కలాన్ రెండు గ్రామపంచాయతీలకు సెక్రటరీగా ఉన్న విశ్వనాథం మాత్రం గ్రామసభ ఉందని గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా అధికారుల ఆదేశాలను బేఖాదర్ చేశారు.మాధారం,మీనేపల్లి కలాన్ గ్రామపంచాయతీల్లో పంచాయతీ పాలకవర్గానికి, గ్రామస్థులకు గ్రామసభ ఉందని ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించారు.శుక్రవారం ఇదే విషయం పై కార్యదర్శి ని వివరణ కోరగా సమాచారం ఇవ్వనిది నిజమే గ్రామానికి వచ్చాక ఉన్నవారితో గ్రామసభ పెడుతామాని చెప్పుకొచ్చారు.గ్రామపంచాయతీ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు ఇలా చెప్పడం చూసి షాక్ తిన్నారు.అనంతరం గ్రామానికి చేరుకొన్న పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్ మాధారంలో,మీనేపల్లికలాన్ గ్రామాలల్లో 15,12 మందితో తూతూ మంత్రంగా గ్రామ సభలను ఏర్పాటు చేశారు.ఈ ఘటనపై గ్రామస్తులు ఎందుకు మాకు సమాచారం ఇవ్వలేదని పాలకవర్గం,గ్రామస్తులు అడిగితే పంచాయతీ కార్యదర్శి పొంతన లేని సమాధానాలు చెప్పడం విమర్శలకు తావిస్తోంది.ఇక ఇదే విషయాన్ని ఎంపీవో విజయ్ కుమార్ ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి గ్రామసభ ఉందని సమాచారం ఇవ్వకపోవడం తప్పేనని,పూర్తి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకొంటామని చెప్పుకొచ్చారు.ఏది ఏమైనా గ్రామసభ ఉందని సమాచారం ఇవ్వకపోవడం పంచాయతీ కార్యదర్శి చేసిన తప్పు మరి దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా చేసింది మా అధికారే అని ఆయనకే వత్తాసు పలుకుతారా అనేది వేచి చూడాలి.




# ధాన్యం కొనుగోలులో వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి ఏప్రిల్ 24 :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలను ఏర్పాటు చేసి కొనుగోలులో వేగవంతం చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చండూరుమండలంలోని చామలపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రాలలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఒకే మిల్లు ద్వారా కొనుగోలు జరుగుతుండటంతో ఆలస్యమవుతోందని గమనించి, మరిన్ని మిల్లులను కేటాయించాలని ఎంఆర్ఓకు సూచించారు. సమీప మిల్లులకు ధాన్యాన్ని ట్యాగ్ చేసి త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతి మిల్లులో ఒక అధికారిని నియమించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా చామలపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తమ గ్రామంలోని శేషు లేటి. ఫీడర్ వాగు సంబంధించిన నష్ట పరిహారంమాకు అందలేదు ల్యాండ్ సర్వే చేశారు కానీ అమౌంట్ ఇవ్వలేదు. ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని సర్పంచ్ కోరారు . స్పందించిన కలెక్టర్ వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ స్పందనపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వచ్చే విద్యా సంవత్సరానికి విద్యా ప్రమాణాల మెరుగు కోసం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.?ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో తెలంగాణ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మోడల్ స్కూల్ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ఒకే చోట ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందుబాటులో ఉంటుందని చెప్పారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డైనింగ్ హాల్, కిచెన్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, మూత్రశాలలు (టాయిలెట్లు), బాత్రూములు, విశాలమైన ఆట స్థలం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అలాగే విద్యార్థుల రవాణా కోసం బస్సుల సదుపాయం కల్పించబడుతుందని,నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చని చెప్పారు.అనంతరం పాఠశాలలో సెన్సెక్స్ లో సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ తిరుగుతూ పూర్తి చేయాలని ఈనెల 26 నుంచి సెల్ఫ్ ఎనిమిరేటర్ ప్రభుత్వ ఉద్యోగస్తులు చేయాలని స్వయంగా మీ ఫ్యామిలీకి సంబంధించిన నమోదు చేసుకోవాలని తెలిపారు.మే 11 నుంచి హెచ్ ఎల్ బి సి 32 ప్రశ్నలకు అన్నిటికి సమాధానం చెప్పే విధంగా డోర్ టు డోర్ తిరిగి చేయాలన్నారు. వీరి వెంట చండూరు ఆర్డిఓ . శ్రీదేవి తహసిల్దార్ రవికాంత్ వర్మ ఎంపీడీవో బండ యాదగిరి. ఎంఈఓ సుధాకర్ రెడ్డి. చండూరు సిఐ ఆదిరెడ్డి అధికారులు ఉన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

**అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణం లోని రాజరెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ బలోపేతం అయినప్పుడే అన్ని ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, ఈ ఎన్నికల్లో అందరు పోటీ చేసి గెలిచి కార్యకర్తలు నాయకులుగా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాని అందు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయటానికి అయినా తాను సిద్దమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమం చేయటానికి కూడా అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు.



# డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

**డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**తాండూరు, ఏప్రిల్ 24 నీలగిరి వార్త :**

డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం తాండూర్ ప్రాంతంలో డ్రైనేజి వ్యవస్థను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రత్యక్షంగా పరిశీలించారు. తాండూర్ నియోజకవర్గం లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కాలువల సమస్యలు, మురుగు నీటి నిల్వలు మరియు పారుదల లోపాలను గమనించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.డ్రైనేజి కాలువల శుభ్రత, అడ్డంకులు తొలగింపు, నీటి సాఫీగా పారుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడైనా నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు , ఇంజినీరింగ్ సిబ్బందితో సమావేశమై, డ్రైనేజి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నియమితంగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ ను పరిశీలించారు.అనంతరం పట్టణము లో మంజురైనా 581 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పరిశీలించారు.సిసి రోడ్లు, త్రాగు నీరు, విద్యుత్, అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ తో పాటు ఆర్ డి ఓ అనిత, తహసీల్దార్, డి ఇ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# వివాహ విందులో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలోని దుర్గం కొత్తబాది తండాలో కామారెడ్డి 2వ వార్డ్ కౌన్సిలర్ మోతిలాల్ తమ్ముడి వివాహ విందులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త దంపతులను ఆశీర్వదించిన షబ్బీర్ అలీ వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులతో కలిసిమెలిసి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నౌసిలాల్, ఇప్ప శ్రీనివాస్, కౌన్సిలర్లు షేరు, అంజాద్, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానాలు చేసుకోవద్దు మీకు అండగా బీజేపీ ఉంటుంది

**బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్..**

**మియాపూర్ నీలగిరి వార్త..**

ఆర్.టి.సి కార్మికుల సమ్మెలో భాగంగా నర్సంపేట లో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదాన మృతికి నివాళులు అర్పిస్తూ...మౌన ప్రదర్శన చేస్తున్న మియపూర్ ఆర్.టి.సి కార్మికుల కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్ హాజరై శంకర్ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ టి సి కార్మికులను మోసం చేశాయి అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి మోసం చేసింది అని, ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సరూర్ నగర్ కార్మికుల సభలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, మ్యానిఫెస్టోలో పొందుపరచి అధికారం లోకి వచ్చి ఇప్పుడు ఆర్టీసి ని విలీనం చేయడంలోనూ, కార్మికుల సమస్యలు పరిస్కరించడం లోను నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తోంది అని విమర్శించారు.

కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి ముఖ్య కారణమైన ఫ్రీ బస్ పథకాన్ని ఎంతో క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల 55 రోజులు సమ్మె చేస్తే ఆనాడు మేము మద్దతు తెలిపి అండగా ఉన్నామన్నారు. ఇప్పుడు మీరు చేసే సమ్మెకు బీజేపీ అండగా ఉంటుందని. శంకర్ గౌడ్ ఆత్మబలిదానం సంఘటన నన్ను చాలా కలచివేసింది అని ఇది చాలా బాధాకరం. ఆర్టీసీ కార్మికుల ప్రాణాలు బలి తీసుకోవడమేనా ప్రజాపాలన అంటే అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. ఏ



కార్మికుల క్షణకావేశంలో ఎవరూ ఆత్మ బలిదానాలకు పాల్పడొద్దని ఆర్టీసీ కార్మికులు కోరారు. సహనంతో శాంతి యుతంగా పోరాటం సాగించి మన సమస్యలు మనంసాధించుకుందాం వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేసి ఇతర సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, పత్తి బసవ శివ, జితేందర్, శ్రీధర్ గౌడ్ ,రవి గౌడ్, శ్రీనివాస్ చారి, సీతారామరాజు, భరత్ కుమార్ ,రాము ,మన్యం యాదవ్, శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవల్లో సాంకేతిక విప్లవం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను అందజేసిన ఎమ్మెల్యే**

**తాండూరు, ఏప్రిల్ 24 నీలగిరి వార్త :**

అంగన్వాడీ సేవల్లో సాంకేతిక విప్లవం కొనసాగాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని కార్యకలాపాలను డిజిటలైజ్ చేయడం ద్వారా సేవల్లో వేగం పెరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలను ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా మరింత పారదర్శకంగా, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసే వీలుంటుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా అంగన్వాడీ టీచర్లు తమ బాధ్యతలను మరింత సమర్ధవంతంగా నిర్వహించవచ్చన్నారు. అంగన్వాడీ సిబ్బంది సేవలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అభివృద్ధి, మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో, డిజిటల్ సేవలు అందించడంలో టీచర్లకు మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ , ఏఎంసి చైర్మన్లు నర్సింలు , అంజయ్య , రజాక్ , మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, అధికారులు, మండల నాయకులు ,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత,అనాలోచిత నిర్ణయాలు.

**అనుభవ రాహిత్యానికి తోడు మోసపూరిత అబద్ధపు పునాదులపై వెలిసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి**

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జీడిమెట్ల బస్ డిపో ముందు ఆర్టిసి కార్మికులు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రభుత్వ మొండి వైఖరీ తో ఆత్మహత్య చేసుకున్న ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఆర్టిసి డిమాండ్ లు న్యాయమైన డిమాండ్లు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలు కేసిఆర్ గారు ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి గెజిట్ ను రీలీజ్ చేశారని, కానీ ఇప్పటి కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఆర్టీసీ విలీన ప్రక్రియను అమలు చేయకుండా కావాలనే నిర్లక్ష్యం చేస్తూ కార్మిక, కర్షకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో రేవంత్ రెడ్డి ఆర్టీసి అంశంలో డిజిల్ పై జిఎస్టీ ఎత్తివేస్తేనే సంవత్సరానికి700 కోట్ల లాభం చేకూరుతుందని చెప్పి దాని అమలును అడ్డుకుని ఆర్టిస్టు కార్మికులతో, కుటుంబాలతో ఆడుకుంటూ ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిని అ డ్డు కుం టు న్నా ర ని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆర్టిసి కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువత ఇలా ఏ ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరన్నారు. ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే మీరు నన్ను కోసుకున్నా నా దగ్గర ఒక్క రుపాయి లేదని అబద్ధాలు మాటలతో కాలం వెల్లదీస్తూ, హైదరాబాద్ లో లేని నగరం సృష్టించేందుకు వేలకోట్లు, మూసి ప్రక్షాళన పేరిట 1.50లక్షల కోట్లు వెచ్చిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ లో రేవంత్ రెడ్డి తన సీటు కాపాడుకునేందుకు ఇప్పటికే 70సార్లు డిల్లీకి మూతాలు





మోస్తూ తన సియం సీటును కాపాడుకుంటూ తను మోజుపడ్డ మిస్ యూనివర్స్ అందాల పోటీలు,తన మోజు తీర్చుకునేందుకు మెస్సీతో కలిసి ఆడే పుట్ బాల్ ఆటలకు వందల కోట్లు వెచ్చిస్తున్నారే తప్ప కార్మికులు,కర్షకులు,రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని విమర్శించారు. ఏదేమైనా భారతదేశంలోని అన్ని రాష్టాల్లో సియం హోదాలో ఘోరంగా విఫలమైన సియంగా అఫఖ్యాతిని మూట గట్టుకున్నాడు సీఎం రేవంత్ రెడ్డి. ఏది ఏమైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అన్ని వాగ్దానాల హామీలు నేరవేర్చే వరకు తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, సిఐటీయూ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మన సంక్షేమం కోసం పనిచేసే నేత, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ముగ్గురు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ లబ్ధిదారుడు టీ.ఎన్. బుచ్చమ్మ భర్త కృష్ణయ్య కు రూ. 1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 129 - సూరారం డివిజన్ న్యూ షాపూర్ నగర్ కు చెందిన మేకల హర్షవర్ధన్ తండ్రి క్రిష్ణ 2,00,000/- లక్షలు ( రెండు లక్షల రూపాయలు) మంజూరు కాగా ఇంకొక లబ్ధిదారుడు 132 - జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ కు చెందిన బోయ హనుమంతు తండ్రి బి. నర్సప్ప రూ. 1,25,000/- (ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎండీ.సిద్దిక్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, బషీరుద్దీన్, లక్ష్మణ్, బాలు నేత, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణ రెడ్డి, హరి ప్రసాద్, హనుమంతు, ఎర్ర బంటి, రమ్మీ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో జీడిమెట్లలో భారీ ర్యాలీ




**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకుమద్దతు గా సిఐటియు ఎఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల డిపో వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్. మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22 నుండి ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు. జీడిమెట్ల ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక కార్మికులు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనని ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రావలసిన సుమారు రు. 400 కోట్లతో పాటు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించి, సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలి. అద్దె బస్సుల ముసుగులో సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎలక్ట్రిసిటీ బస్సులు ప్రైవేటు వ్యక్తుల ద్వారా




కొనుగోలు చేసి నడువుతున్నదాని ప్రభుత్వమే నేరుగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి, వాటిని సంపూర్ణంగా ఆర్టీసి సంస్థకే అప్పగించాలనీ ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ నియామకాలను వెంటనే చేపట్టి కార్మికులపై ఉన్న అదనపు వనిభారాన్ని తగ్గించాలి. గుర్తింపు సంఘం ఎన్నికలను జరపకపోవడం అంటే వారి హక్కులను కాలరాస్తూ, కార్మికుల గొంతు నొక్కడమే. ఇది కార్మిక వర్గం సాధించుకున్న హక్కులపై దాడి. చేయడమే. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి. సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 39 వేల మంది కార్మికులు రోడ్డున పడేలా రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణికుల మరియు ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుల అంజయ్య టీవీఎస్ రమణ ఏఐటియుసి నాయకులు ఉమా మహేష్. స్వామి హరినాథ్. నరసింహారెడ్డి. కే శీను ఆంజనేయులు. మల్లారెడ్డి. శ్రీశైలం. జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు రాజు గోవర్ధన్ గీత డానియల్ ఆర్టీసీలోని వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి. టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవగాని శంకర్రావు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం హైద్రాబాద్ లో మే 12న జరగనున్న తెలంగాణ జన సమితి ప్ల్లీనరీ భవిష్యత్ రాజకీయాలకు వేదిక కానున్నదని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...బీజేఎస్ శ న ప్లీవరీ హైద్రాబాద్ లో మే 12న జరుగుతుందని తెలిపారు ఈ ప్లీనరీ ను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉద్యమ ఆకాంక్షలను సాదించేందుకు నమం బిగించాలని పిలుపునిచ్చారు ప్రజాస్వామిక తెలంగాణ ను। నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. కేంద్రం రాష్ట్రాల ప్రాభాల్యం ను తగ్గించేందుకు ఆ శాస్త్రీయమైన డీలిమిటేషన్ ను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రం కుట్రల ను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాడాను శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు, పి.ధనమూర్తి, మల్సూర్, ఆంజనేయులు, యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాలుగోన్నారు....



## అక్రమ నల్లబెల్లం పట్టివేత

### బొమ్మిశెట్టి శ్రీనివాస్ పై కేసు నమోదు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో బొమ్మిశెట్టి శ్రీనివాస్. అనే వ్యక్తి నల్లబెల్లం తయారీ చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నాడని కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. టాస్కోర్స్ బృందం, నేలకొండపల్లి సిబ్బంది తో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మండలం లోని కోనాయిగూడెం లో నల్లబెల్లం అక్రమ రవాణా జరుగుతున్న విషయం ను తెలుసుకున్న ఎక్సైంజ్ అధికారులు శుక్రవారం రాత్రి దాడులు చేశారు. గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా నల్లబెల్లం ను తయారు చేసి గూడంబ తయారీదారులకు విక్రయిస్తున్నట్లు విచారణ లో తెలటంతో ఇతని పై కేసు నమోదు చేసి 1,914 కిలోల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు... అశ్రమ మద్యం తయారీకి సహకరించే వారిపై, నల్లబెల్లం నిల్వలు, రవాణా మరియు విక్రయాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో డీబీఎఫ్ సీఐ కరుణ శ్రీ, నేలకొండపల్లి సీఐ రమేష్, ఎస్సై లతలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు

### ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**



ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో దీ=ూ పార్టీ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఘాటుగా విమర్శించారు ... బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న పండడం హార్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.. దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు..రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు..వీరు మోసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు..రైతులు అంత యార్డ్ లలో బస్తాలను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు..రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం సృష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు..ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు,తుమ్మల నాగేశ్వరరావు గారు,పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సృష్టమైన ఆదేశాలు ఇచ్చారు..ఇప్పటికే మూపై కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు..ఇంకా అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు..ఇప్పటికే 50వేల మెట్రిక్ టన్నులు కోనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేయడం జరిగిందని తెలిపారు..ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..

# సేకరించిన తడి చెత్త వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి.

### నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలో సేకరించే తడి చెత్తకు సంబంధించిన వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సూచించారు.

హన్మకొండలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్‌లోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మేయర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ విధానాలను పరిశీలించి, మరింత సమర్థవంతంగా పనులు నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తడి చెత్త సేకరణకు సంబంధించిన రిజిస్టర్‌ను మేయర్ పరిశీలించి, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, నగరంలో తడి చెత్త సేకరణ పరిమాణాన్ని పెంచే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, చెత్త వర్గీకరణను సమర్థంగా అమలు చేయాలని, తడి చెత్తను వేరు చేసి సేకరించే ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని మేయర్ తెలిపారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి.

### 37వ డివిజన్ కార్పోరేటర్ భోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు పడమరకోట ఎస్సీ కాలనీ, పుప్పాల వాడ కింద ఉన్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతుండగా శు క్రవారం కార్పొరేటర్ సువర్ణ సురేష్ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా డ్రైనేజీ వాటర్ మరియు వర్షపునీరు ప్రైవేట్ స్థలాలలో పేరుకుపోవడం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, వ్యవసాయం చేసుకునే భూములు కూడా మీతో మునిగిపోతుండేది మున్సిపల్ కార్పొరేషన్ నుండి ప్రత్యేకించి 15 ఫైనాన్స్ నిధుల నుండి సుమారు 60 లక్షల నిధులతో బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ కి,మేయర్ కి స్థానిక మంత్రివర్యులు కొండా సురేఖ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పంటలు పండే భూములు కూడా బురదలో మునిగిపోవడం వలన రైతులు కూడా ఎంతో ఇబ్బంది పడ్డారని అందుకు శాశ్వత పరిష్కారంగా నేడు నిర్మించే ఈ బాక్స్ డ్రైన్ ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో కూడా నివాసంగా ఇల్లు నిర్మించుకోవడానికి భవిష్యత్ తరాలకు కూడా ఈ డ్రైన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ



పనులు మేం కార్పొరేటర్ గా ఉన్నప్పుడే జరుగుతుండడం ఎంతో సంతోషమని ఎప్పటికీ ప్రజల్లో గుర్తిండి పోయే పనిగా ఈ డ్రైనేజీ నిర్మాణం ఉంటుందని అన్నారు. ఈ పనుల్లో నాణ్యతను పాటించి ఎన్నో ఏళ్లు మంన్నికగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ కు,అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పుప్పాల అనిల్,డైమండ్ బాబు, ప్రవీణ్, కోటి రవీందర్ కాంట్రాక్టర్, వర్కర్స్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు.





### పల్లకి సేవ,శేష వాహన సేవ,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారికి పల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ పై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. పల్లకిలో సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భోగాలు సమకూరుతాయి. ప్రజలు వారికి బ్రహ్మరథం పడతారు. శేషవాహనంపై సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు విద్యారణ్య జయంతి ని పురస్కరించుకొని భద్రకాళీ దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని విద్యారణ్యుల విగ్రహానికి పుష్పమాల సమర్పించి విద్యారణ్య ఉత్సవాలను ప్రారంభించారు. మాలిక్ ఖాఫర్ దండయాత్రలో కాకతీయ సామ్రాజ్యం చిన్నాభిన్నమై సనాతన ధర్మం దేశంలో పతనావస్థకు చేరుకున్న తరుణంలో విద్యారణ్యుడు ప్రజలను జాగరూకులను చేసి వెన్నుతట్టి హరిహర బుక్కరాయల ద్వారా అనెగొంది వద్ద విజయనగర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన హైందవ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాణకర్త శ్రీ విద్యారణ్యులు. ఇతను వరంగల్ వాసి కావడం గర్వకారణం. నాలుగు వేదాలకు భాష్యాలు రాసి వేద విజ్ఞానాన్ని ప్రజల ముంగిటకు తెచ్చి సకల జనులు దక్షిణా పథం మొదలుకొని సమస్త భారతావనిలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా బాటలు వేసిన మహనీయులు శ్రీ విద్యారణ్యులు. దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీ శారదా పీఠాన్ని శృంగేరీ మహాసంస్థానంగా తీర్చిదిద్ది ధర్మసంస్థాపనలో శృంగేరీ పీఠాన్ని మకుటాయమానంగా చేసిన మహాఘనుడు శృంగేరీ 12వ పీఠాధిపతులు శ్రీ విద్యారణ్యులు. ఈ రోజు బ్రహ్మోత్సవములకు కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న కమ్మసేవా సంఘం ప్రముఖులలో అధ్యక్షులు రావిపాటి వెంకటేశ్వర్రావు అధ్వర్యవమున ముఖ్య అతిథులుగా ధర్మకర్త నార్ల సుగుణ, డా॥ పాతూరి విష్ణుప్రియారావు- డా॥ ఉషబాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గంగవరపు రామకృష్ణ ప్రసాద్, పూర్వ అధ్యక్షులు మందటి కోటేశ్వరరావు, మండపల్లి కిష్టయ్య, ఉపాధ్యక్షులు కాపా వెంకటేశ్వర్లు, త్రిపురనేని సుబ్రహ్మణ్యం, పూనాటి హరిబాబు, యలమంచిలి వెంకట కృష్ణారావు, బండ్ల రవీంద్రబాబు, కొల్లి అనిల్ కుమార్, ఉమినేని శ్యాం, ధనేకుల రాంబాబు, శ్రీధర్, గూడవల్లి శ్రీహరి, భవాని, పూనాటి గాంధీ, పోటు రమణయ్య, గల్లా కొండలరావు, కూండ్ల చంద్రశేఖర్, మలినేని కృష్ణ, కిరణ్మయి, ముప్పసాని విజయలక్ష్మి, బండ్ల రత్నకుమారి, వెల్లంకి మాధురి, శాఖమూరి పద్మజ, కొల్లి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కమ్మసేవా సంఘం వారు నిర్వహించిన రుచికరమైన అన్నప్రసాద వితరణ భక్తుల ప్రశంసలకు పాత్రమయ్యింది.సాయంకాలం అమ్మవారి శేషవాహన సేవ కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరుపల్లి రవి అధ్వర్యంలో నిర్వహించబడింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఉర్సు ప్రతాప్ నగర్ లో ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలి.

### స్థానిక కార్పొరేటర్ మరుపల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉర్సు ప్రతాప్ నగర్ లోని గుండు మైసమ్మ ట్రాన్స్ఫారం పరిధిలో ఉన్న ఇండ్లకు తరచుగా కరెంటుకు అంతరాయం కలుగుతున్నందున నూతనంగా ట్రాన్స్ఫారంలు ఏర్పాటు చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శుక్రవారం రోజున కరీమాబాద్ సబ్‌స్టేషన్ ఎలక్ట్రికల్ ఏ ఈ సంపత్ లైన్మెన్ సాంబయ్యలతో కలిసి ప్రతాప్ నగర్ లోని ప్రాంతాలను పరిశీలించినారు మరుపల్ల రవి మాట్లాడుతూ తరచుగా కరెంటు నిలిచిపోవడం ఫుల్ కరెంట్ రావడం వల్ల ఇంట్లోని వస్తువులన్నీ పాడైపోతున్నాయని ఏఈ సంపత్ గారికి తెలియపరిచారు కరీమాబాద్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఏఈ సంపత్ మాట్లాడుతూ గుండు మైసమ్మ ట్రాన్స్ఫారం పై ఎక్కువగా లోడు పడుతున్నందున తరచుగా కరెంట్ నిలిచిపోతున్నందున ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే నని తరచుగా కరెంటు నిలిచిపోవడం నివారించడానికి లోడ్ తగ్గించడానికి నూతనంగా ట్రాన్స్ఫారంలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు కార్పొరేటర్ మరుపల్ల రవి సంపత్ లైన్మెన్ సాంబయ్యలు కలిసి గుండు మైసమ్మ వద్ద ఒకటి ఎల్లమ్మ మండవ వద్ద మరొకటి



ట్రాన్స్ఫారంలు ఏర్పాటుకు స్థలం గుర్తించినారు.

# ట్రాఫిక్ సిబ్బందికి వాటర్ బాటిళ్ల పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మండుటెండల్లో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అధికారుల ఊరట.వరంగల్ ట్రాఫిక్ పీఎస్ లో ఏసీపీ సత్యనారాయణ చేతుల మీదుగా బాటిళ్ల పంపిణీ.ఇన్స్పెక్టర్ సుజాత ఆధ్వర్యంలో సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు.ఎండ తీవ్రత దృష్ట్యా సిబ్బంది తప్పనిసరిగా తగినంత నీరు తాగాలని అధికారుల సూచన.వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిబ్బందికి దిశానిర్దేశం.





# హనుమకొండ కలెక్టరేట్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు.

## మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే, మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజాపాలన ప్రగతి పథం కార్యక్రమం లో భాగం గా శుక్రవారం హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్(పశ్చిమ)శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఇళ్ల కు సంబంధించిన ధ్రువపత్రాలను అందజేసిన నగర మేయర్ గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రవి మునిసిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్ లు శ్రీమాన్ జక్కుల రవీందర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ మానస రాంప్రసాద్ విజయశ్రీ రజాలే మామిండ్ల రాజు రంజిత్ రావు బల్దియా డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే అభివృద్ధి: గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఇంద్రనగర్ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆలోచనల ప్రకారం స్వాతంత్ర్యానికి మించి పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు ప్రతి కుటుంబం తమ ఇల్లు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా భావించాలని మరుగుదొడ్ల వినియోగం తప్పనిసరిగా పాటించాలని సూచించారు బహిరంగ మలవిసర్జన వల్ల వ్యాధులు వ్యాపిస్తాయని హెచ్చరించారు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు వర్షపు నీటిని వినియోగించడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనలో గ్రామస్తుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు







# లక్ష్మీ నగర్ బొడ్రాయి రెండో వార్షికోత్సవంలో పాల్గొన్న

## స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


శుక్రవారం 32వ డివిజన్లో లక్ష్మీ నగర్ బొడ్రాయి 2వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఈ కార్యక్రమంలో బొడ్రాయికి పాలభిషేకం హోమాలు పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి బొడ్రాయి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని బొడ్రాయి దేవతల ఆశీర్వాదం తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బత్తిని లింగయ్య దద్దనాల రమేష్ గోగికరి రవి రేణుక వంటల మల్లమ్మ పసునూటి సువర్ణ చల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .



# ఎన్నికల వాగ్దానాలను అమలు చేస్తా

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

స్థానిక సంస్థల పంచాయతీరాజ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందు వరుసలో ఉంటానని చింతలపల్లి సర్పంచ్ బొంకూరి రజిత ఓ ప్రకటనలో తెలిపారు చింతలపల్లిలో గ్రామంలో ఎన్నికలలో వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా గ్రామంలోని రెండు బోర్లను రిపేరు చేసి ప్రజలకు తాగునీరు అందించుటకు కృషి చేసినట్లు తెలిపారు రానున్న రోజులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ప్రజలు నామీద గౌరవంతో నమ్మకంతో ఎంపీటీసీగా ప్రస్తుతం సర్పంచ్ గా అవకాశాన్ని కల్పించారని గ్రామప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు



# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన.

## వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో భాగంగా కాశీబుగ్గకు చెందిన బాంబుల కుమార్ తల్లి గుళ్ళ పెల్లి రమణమ్మ దశ దినకర్మ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ రాక్ స్టార్ వీ. నా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ టి సి డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన.

## జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో గురువారం ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా ఆర్ టి సి డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ పెట్రోలు పోసుకుని ఆత్మహత్య కు పాల్పడిన శంకర్ గత రాత్రి మరణించగా శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ ఆర్ టి సి నాయకులు శంకర్ మృతదేహంపై పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఒక సొంత ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్ టి సి యాజమాన్యంతో చర్చలు జరిపి వారి డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆర్టీసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడిశాల అశోక్ గౌడ్, నర్సంపేట ఆర్ టి సి డిపో అధ్యక్షులు కొలిశెట్టి రంగయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంద మల్లేశం ముదిరాజ్ లతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ ఆర్టీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి.





### ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి బాధాకరం..

### నగర మేయర్ కొలగని శ్రీనివాస్.


నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో శుక్రవారం రోజున ఆర్టీసీ జేఏసి కార్మికుల కు మద్దతు , సంఘీభావం ప్రకటించి, . ఆర్టీసీ డిపో వద్ద కార్మికులతో కలిసి ఆంధోళన కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు బస్టాండ్ నుండి కార్మికులతో కలిసి అమరవీరుల స్థూపం వరకు మేయర్ కొలగని శ్రీనివాస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మేయర్ విచారం వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసిని ప్రభుత్వం లో విలీనం చేస్తూ కార్మీకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి కార్మీకుల బకాయి ఉన్న వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని చేయాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మీకులను పట్టించుకొక పోవడం వల్లే ఆత్మహత్యలు చేస్కోవల్సిన పరిస్తితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మీకులు చేస్తున్న న్యాయపోరాటానికి బీజేపి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రబుత్వ మొండి వైఖరి వల్లే నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం జరిగిందని... దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించి డిమాండ్ల నెరవేర్చాలన్నారు. ఆర్టీసీ కార్మీకుల పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. ఆర్టీసీని బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త బస్సులను కోనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ అద్దెబస్సులను నడుపుతూ కార్మీకులకు తీరని అన్యాయం చేస్తుందని.. వెంటనే నడిపిస్తున్న అద్దె బస్సులను తగ్గించాలన్నారు. 30 శాతం ఫిట్ మెంట్ తగ్గకుండా 2021 వేతన సవరణలను వెంటనే చేపట్టి ఆర్టీసీ జేఏసి కార్మీకులు తీస్కున్న సమ్మెను విరమింప చేయాలన్నారు ఆర్టీసీ జేఏసి ప్రభుత్వం ముందు ఉంచిన 32 న్యాయమైన డిమాండ్ల పై కార్మీక సంఘాలతో సానుకూలంగా చర్చలు జరిపి వాటిని నెరవేర్చే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసి సంస్థలో నూతన రిక్రూట్ మెంట్ చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మీకుల హక్కుల కోసం పోరాటం చేసే వారికి మద్దతు తెలిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీస్కోవాలన్నారు. గుర్తింపు పొందిన కార్మీక సంఘాల యూనియన్లను వెంటనే ప్రారంబించాలన్నారు. యూనియన్ల ద్వారానే వారి సమస్యలు పరిష్కారం అవుతాయి కాబట్టి... యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరిపి... వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడి సమ్మెలో ఉన్న 39 వేల మంది కార్మీకులతో తక్షణమే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం సానుకూలంగా చర్చలు జరపకుండా... సమస్యలను పరిష్కరించ కుండా కార్మీకులను బెదింపులకు గురి చేయడం మూర్ఖత్వమని మండి పడ్డారు. ఇప్పటికైన చర్చలు జరిపి... వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని... సమ్మెను విరమింపజేసేలా చర్యలు తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చంద్ర, దేవసాని సరస్వతి, మాసం గణేష్, తోట అనిల్ మరియు ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మీకులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గం లోని కొన్ని మండలాలకు కళ్యాణ లక్ష్మి షాదీ వరకు చెక్కుల పంపిణీ.

కోటగిరి, ఏప్రిల్ 24, నీలగిరి వార్త..

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని సి సి డి సి ఫంక్షన్ హాల్లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్, మండలాల కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులు 286 మందికి రూ 2,86,33,176/- చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, పాల్గొన్న వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు.మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు. లి వర్ని మండలం 67 మంది లబ్ధిదారులకు రూ 67,07,772/- చందూర్ మండలం 33 మంది లబ్ధిదారులకు రూ 33,03,828/- మోస్రా మండలం 16 మంది లబ్ధిదారులకు రూ 16,01,856/- రుద్రూర్ మండలం 15 మంది లబ్ధిదారులకు రూ. 15,01,740/- కోటగిరి మండలం 96 మంది లబ్ధిదారులకు రూ. 96,11,136/- పోతంగల్ మండలం 59 మంది లబ్ధిదారులకు రూ. 59,06,844/- ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికులారా, ఆత్మహత్యలు చేసుకోవద్దు ఎత్తోండ రాజేందర్

కోటగిరి, ఏప్రిల్ 24 ,నీలగిరి వార్త.




తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని నిజామాబాదు పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఎత్తోండ రాజేందర్ ఈరోజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎత్తోండ రాజేందర్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులారా... ఆత్మహత్యలు చేసుకోవద్దు. మీ ప్రాణాలు ఎంతో విలువైనవి. సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా పోరాటం చేయాలి గానీ, ప్రాణ త్యాగం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదు. ఇలాంటి ఘటనలు మీకుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి అని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర అమోఘమని గుర్తుచేస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల సంక్షేమం, హక్కులను కాపాడే దిశగా తక్షణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ హక్కుల కోసం పోరాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి దురదృష్టకర నిర్ణయాలకు పాల్పడవద్దనిఎత్తోండ రాజేందర్ తెలిపారు.

## డిసిసి పార్టీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా డీసీసీ ఆఫీస్ కార్యాలయంలో భారీ చేరికలు, బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన భారీ సంఖ్యలో యువత మరియు కార్యకర్తలు. జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి ఆధ్వర్యంలో (టిపిసిసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలకు మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 24వ వార్డ్ ఇంద్రనగర్ కాలనీ నుండి 40మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి జిల్లా అధ్యక్షులు, మరియుగడ్డం చంద్రశేఖర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నాయకులు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తామని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని కొత్తగా చేరిన కార్యకర్తలు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద మహేష్,సుదర్శన్, రాజు, శ్రీను, చంద్రం, రామకోటి, నందు, ప్రశాంత్, రఘు, రాజలింగం, గుడ్ల శీను, బ్రహ్మం, సంజయ్, దినేష్, అక్షయ్, మనోజ్, వరుణ్, బబ్లు, వసంత్, సూర్య, శశి, ప్రకాష్, శ్రీకాంత్, నవీన్, గణేష్, అజయ్, మల్లయ్య, ప్రకాష్, బన్నీ ఉన్నారు.




### గాంధారి పట్టణంలో అల్తాఫ్ హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా గాంధారి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్తాఫ్ హుస్సేన్ కుటుంబాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,అల్తాఫ్ హుస్సేన్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. ఆయన లాంటి నిబద్ధత కలిగిన నాయకులు అరుదుగా ఉంటారు. వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. నేను వ్యక్తిగతంగా కూడా మీకు తోడుగా ఉంటాను. మీ కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా నేను అందుబాటులో ఉంటాను. ధైర్యంగా ఉండాలి. అన్నారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ తన వంతుగా రూ. 50,000/- ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు షబ్బీర్ అలీ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ పశువధపై తీసుకున్న చర్యల నివేదికనుఇవ్వాలి

### జీహెచ్ఎంసీని ఆదేశించిన హైకోర్టు

### తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో పశువుల అక్రమ రవాణా, పశువధకు సంబంధించిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ జీహెచ్ఎంసీ కమీషనర్, జీహెచ్ఎంసీ (చార్మినార్ జోన్) డిప్యూటీ కమీషనర్ ను ఆదేశించారని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. ఈ రిట్ పిటీషన్ ను తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ చట్టంలోని వివిధ నిబంధనలను అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం... ఇబ్బంది కలిగించే విధంగా జంతువులను ఉంచడం, కమిషనర్ లిఖితపూర్వక అనుమతి లేకుండా మానవ వినియోగం కోసం పశువులను నగరంలోకి తీసుకురావడం నిషిద్ధమని అన్నారు. వేలాది పశువులను అనుమతి లేకుండా నగరంలోకి తీసుకువచ్చి అక్రమంగా వధిస్తున్నారని గోశాల ఫెడరేషన్ తరపున న్యాయవాది జివెల్ నరసింహారావు వాదించారని ఆయన పేర్కొన్నారు. పదేపదే విన్నవించుకున్నప్పటికీ, ముఖ్యంగా బక్రీద్ సమయంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఒక సంక్షిప్త నివేదికను కోర్టు ముందు ఉంచాలని న్యాయమూర్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారని ఆయన తెలిపారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మత్స్యపారిశ్రామిక రామక్రిష్ణకాలనీ గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార లి.సంఘం ఎన్నికలను సంబందిత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి సాజిద్ పేర్కొన్నారు. ఛైర్మన్ గా బోళ్ల శంకర్, ఉపాధ్యక్షులుగా రేగుల శ్రీనివాస్,కోశాధికారి గా దాసరి తిరుపతి,డైరెక్టర్లుగా కోతి రాజ్ కుమార్,పండుగ శ్రీనివాస్,గంగు రాయమల్లు,కోతి మల్లేశం,గోనెల పర్శరాములు,గోనెల ఎల్లయ్య లు ఎన్నికైనట్లు తెలిపారు.నూతన కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.



## అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే మరియు గర్భిణీలకు శ్రీమంతం అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది అంగన్వాడీ కేంద్రంలో జరిగే ఎటువంటి ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఐదు రకాల అభివృద్ధిలో అనగా శారీరక, మానసిక, భాష, సృజనాత్మకత, సామాజిక వ్యక్తిగత భావోద్వేగా అభివృద్ధిలను పెంపొందించవచ్చని చెప్పడం జరిగింది అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఆటపాటల ద్వారా మరియు ప్రత్యక్ష పద్ధతి ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసిస్తారు ఈ మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో మెదడు యొక్క కణాలు 85% అభివృద్ధి చెందుతాయి కాబట్టి ఈ సమయంలో పిల్లలకు మంచి పోషకాహారము మరియు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారి యొక్క చక్కటి భవిష్యత్తుకు పునాది వేసిన వాళ్ళం అవుతాం కాబట్టి అందరూ అంగన్వాడి కేంద్రాల యొక్క సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని ఆకర్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఎసిడిపిఓ సుచరిత రోజా ఎంఎల్హెచ్ ఓ మధు ప్రవచిని ఏఎన్ఎం సృజన అంగన్వాడి టీచర్ జ్యోతి రఫియా ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు ఆశలు పాల్గొన్నారు.

